




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 226 | కర్నూలు | ఆదివారం సెప్టెంబర్ 14 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట**
**కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు**
**22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల**
**భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,సెప్టెంబరు13(శ్రీచక్ర) తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

**కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి**
**శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**
**జిల్లాల ఎసీపీలతో సిఎం చంద్రబాబు**



అమరావతి,సెప్టెంబరు13 (శ్రీచక్ర) రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

**ఎపిలో మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్**



అమరావతి,సెప్టెంబరు13(శ్రీచక్ర) : పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

**జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి**
**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు**



అమరావతి,సెప్టెంబర్13(శ్రీచక్ర) : రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

**యువత ఇందులో భాగస్వామ్యం కావాలి**
**మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు**
**ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ**

గ్యాంగ్‌టక్,సెప్టెంబరు13 ((శ్రీచక్ర) : దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు.

# అమరావతిపై నాలుక మడత మాటలు

**ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే**
**ఇప్పుడు మాట మార్చిమాట్లాడింటీ వారే**
**వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు**
**డయేరియా మరణాల వార్తలు అబద్దం**
**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

విజయవాడ,సెప్టెంబర్13(శ్రీచక్ర) : వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురాజధానులని ప్చారం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ-, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు- కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరా జరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు- చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు**
**తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం**

అమరావతి,సెప్టెంబర్13(శ్రీచక్ర) : మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్‌ఆర్ కడప గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్థన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు.

# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్టాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రవే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాంను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు.

# కర్నూలు ముజఫర్ నగర్ లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

## అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు





కర్నూలు, సెప్టెంబర్ 13(శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూల్ డీఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాలుగో పట్టణ సిఐ విక్రమసింహ, ఎస్సైలు మోహన్ కిషోర్ ,గోపీనాథ్ ,రామ మునయ్య , పోలీసు సిబ్బంది కలిసి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

## నియోజకవర్గానికి రూ. రూ. 15,77లక్షల అందజేత మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం,సెప్టెంబర్ 13,(శ్రీచక్ర) : సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ని వారి గృహంలో , పార్టీ కార్యాలయంలో నాలుగు మండల తెదేపా నాయకులతో కలిసి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు . మంత్రాలయం మండలంలో పది మంది గాను రూ. 4,49,227 లు కౌతాళం మండలంలో 11మందిగాను రూ. 4,61,675లు , పెద్దకడుబూర మండలంలో 11 మందిగాను రూ. 4,13,694,లు కోసిగి మండలంలో ఎనిమిది మంది గాను రూ. 2,52,824 లను అర్హులైన బాధితులకు మొత్తం 40 కుటుంబాలకు గాను రూ. 15,77,420ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటానని ఎన్నికలలో ఇచ్చిన హామీని మన చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారన్నారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి వరంల ఉపయోగపడుతుందన్నారు. ఆసుపత్రి బిల్లుల భారం తట్టుకోలేని కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తూ, వారిని ఆదుకుంటున్నారు. ఈ సహాయాన్ని కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు రఘునాథ్ రెడ్డి, కోసిగి ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు రామిరెడ్డి, ఆడివప్పగౌడ్, బసలదొడ్డి ఈరణ్ణ, హనుమంతురెడ్డి, టి.బి.పి చైర్మన్ టిప్పుసుల్తాన్, లక్ష్మయ్య, కురువ ఈరణ్ణ, భూషణ్ గౌడ్, యువ నాయకులు సతీష్ నాయుడు, రాకేష్ రెడ్డి, రాజశేఖర్, హోల్వి హనుమంతు, కురువ నాగేష్, వరదరాజు, బసవరాజు, చంద్రప్ప గౌడ్, నరసింహ తదితర గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయలోక్ అదాలత్ లో 8122 కేసులు పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి






కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 13 (శ్రీ చక్ర): జాతీయలోక్ అదాలత్ ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 8122 కేసులు పరిష్కారమయ్యాయని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి తెలిపారు. కర్నూలు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో జాతీయలోక్ అదాలత్ కార్యక్ర కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి ప్రారంభించి మాట్లాడుతూ జాతీయలోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగము చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 20 బెంచీలను ఏర్పాటు చేసి 8122 కేసులను పరిష్కరించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు రూ. 83,96,374/- నష్టపరిహారాన్ని జిల్లా జడ్జి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సిబిఐ కోర్టు జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ మరియు జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టు మానిటరింగ్ సి.ఐ రామానాయుడు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవి రావు ఫౌండేషన్ కు ప్రజాసేవ రత్న పురస్కారం







కోట సెప్టెంబర్ 13 (శ్రీ చక్ర): కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, శ్రీమతి ముప్పవరపు ఆదిలక్ష్మి గార్ల పేరిట ఏర్పాటుచేసిన ఎం వి రావు ఫౌండేషన్ కు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని కెమిస్ట్ అండ్ రిజిస్ట్ మెడికల్ అసోసియేషన్ హాల్లో స్థానిక జయ జయ సాయి ట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రజాసేవ రత్న పురస్కారం జరిగింది. జాతీయస్థాయి గుర్తింపు పొందిన జయ జయ సాయి ట్రస్ట్ నిర్వాహకు లు పూసపాటి బాలాజీ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో సేవా రంగంలోనూ ఉపాధ్యాయ వివిధ కళాకారులను గుర్తించి 2025 శ్రీ సాయి ప్రజాసేవ రత్న అవార్డులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.కోట మండలం చెందోడు గ్రామంలో పదవీ విరమణ చేసిన,అధ్యాపకునిగా శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సభ్యులుగా ఉన్న స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు గారు 2008లో మరణించిన అనంతరం వారి కుటుంబ సభ్యులు 2009లో ఎంవి రావు ఫౌండేషన్ నిర్వహించి నెల్లూరు తిరుపతి జిల్లా ల వ్యాప్తంగా 10500 కార్యక్రమాలు 2022 వరకు నిర్వహించారు.ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ముప్పవరపు ఆదిలక్ష్మి వచ్చే ప్రభుత్వ పెన్షన్ ద్వారా నిస్వార్ధంగా విద్య వైద్య రంగాలతో పాటు విద్యార్థులకు చేయూత ప్రతిభావంతులకు పురస్కారాలు నిర్వహించి పలువురు ప్రశంసలు మన్ననలు పురస్కారాలు అందుకున్నారు.పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణానికి చెందిన జై జై సాయి ట్రస్ట్ వారు ప్రజాసేవ రత్న అనే అవార్డును ప్రశంసా పత్రాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ, సెక్రెటరీ విజయలక్ష్మి లను ఈ పురస్కారము అందజేసి సత్కరించారు.అనంతరం ఫౌండేషన్ నిర్వాహకు లు రాజ్యలక్ష్మి,సుధారాణి పద్మజ సాంబశివరావు లు నిర్వాహకులతో కలిసి లీలామోహన్ కృష్ణను విజయలక్ష్మిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ,శిరిడీకి చెందిన దత్త సాయి అన్నప్రసాదం చైర్మన్ మద్ది రమేష్ బాబు దంపతులు,చిలకలూరిపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కరిముల్లా,చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రహంతుల్లా,డాక్టర్ సుష్మ,హైదరాబాదుకు చెందిన కరోనా సైంటిస్ట్ ఆచార్య తో పాటు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

# ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా నరసప్ప ఎంపిక,



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 13( శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణం నుండి ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా నర్సప్ప ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఏపీజేఎఫ్ రాష్ట్ర నాయకులు కె. హరి నాథ్ రెడ్డి. కె మధు, సుధాకర్ ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎండి.ఫరూక్ .జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ. సాయికుమార్ నాయుడు,సామేలు . వి జే వి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో, ఆయా మండలాల్లో ఏపీజేఎఫ్ కమిటీల నియమాలను ఏర్పాటు చేసే దిశలో అదేవిధంగా యూనియన్ బలోపేతం కై జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుపై ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా నర్సప్ప ను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# చాయ్ దర్బార్ టీ పాయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి,





ఎమ్మిగనూరు,సెప్టెంబర్,13(శ్రీ చక్ర): -ఎమ్మిగనూరు పట్టణంలోని మంత్రాలయం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దర్బార్ టీ పాయింట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని,యువత యొక్క స్వయం ఉపాధి ద్వారానే దేశ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



కర్నూలు, సెప్టెంబర్ 13 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరిని కర్నూల్ నగరంలోని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు .

# నూతన సాంకేతికత పరిజ్ఞానం తో ప్రజల వద్దే తపాలా సేవాలు -జిల్లా తపాలా ఎస్పీ జనార్దన్ రెడ్డి

మంత్రాలయం , సెప్టెంబర్ 13,(శ్రీచక్ర) : తపాల శాఖలో నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో రూపొందించిన ఐయంప 2.౦ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తపాల సేవలను అందిచడం జరుగుతుందని కర్నూలు జిల్లా పోస్టల్ యస్పీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలం పరిధిలోని తుంగభద్ర లోని ఉప తపాల కార్యాలయాన్ని సందర్శించి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తపాల శాఖలో ఇప్పటికే తక్కువ ప్రిమియం, ఎక్కువ బోనస్ తో పాటు తపాల బీమా,ఐపిపిబి ద్వారా ఖాతాలు తెరవడం, ఏఇపియస్ ద్వారా విత్ డ్రా చేయడం, వివిధ రకాల పాలసీలు, ఖాతాదారులకు అందిస్తుమన్నారు. వీటితో పాటు నూతన సంకేతం పరిజ్ఞానం తో 2.0 ఖాతాదారులకు మెరుగైన సేవలను మీ ఇంటి దగ్గరకే వచ్చి సేవలు అందిచడం జరుగుతుందన్నారు. వివిధ రకాల సేవలు ప్రజలకు అందించాడానికి ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి , బిపియంలు , ఎబిపియంల , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ అధికారి నాగరాజు,యస్పీయం రమేష్,యంఓ దివాకర్, రంగారెడ్డి,గోవిందు,శంకర్ రెడ్డి,పునీత్,మౌనిక,అమృత, తేజస్వీని,యశ్వంత్,కృష్ణ, సుమన్,ఖాదర్ భాషా, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి బివి.మోహన్ రెడ్డి జ్ఞాపకార్థనతో తోపుడు బండిని అందజేసిన తనయుడు బీవీ. జైనాగేశ్వర్ రెడ్డి.



ఎమ్మిగనూర్, సెప్టెంబర్, 13( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు సైడ్ పండ్ల వ్యాపారం చేసే సుభద్రమ్మకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిరుపేద కుటుంబాలకు జీవన ఉపాధి కొరకు తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం బీవీ కుటుంబం ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలోని వీధి వ్యాపారాలు చేసుకునే వారు ఎవరైనా కానీ నిరుపేద కుటుంబీకులు రోడ్డు పక్క సైడు ప్రాంతంలో ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోవాలని, ఎవరైనా అధికారులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బివి. సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి అటువంటి వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,పార్టీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ,





గోనెగండ్ల,సెప్టెంబర్,13( శ్రీ చక్ర): గోనెగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు గంజహళ్లి రోడ్డు నుంచి ఆయన ఊరేగింపుగా బయలుదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి బండలాగుడు పోటీల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. స్వామి వారికి ఎమ్మెల్యే బీవీ. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు,కూటమి పార్టీల నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

## కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి








కర్నూలు, సెప్టెంబర్ 13 (శ్రీచక్ర): ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కు ఆశీస్సులు అందచేశారు..బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్య ల పరిష్కారం, భూగర్భ జలాల పెంపు అంశాలపై కూడా దృష్టి పెడతామన్నారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యా రంగం అభివృద్ధి, ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా దృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరమ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

# సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

## జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి








కర్నూలు, సెప్టెంబర్ 13 (శ్రీచక్ర): సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులతో పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ గా ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు, ఆర్టీఐ అంశాల్లో అలసత్వం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు..పనుల్లో వేగం ముఖ్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం అని, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పని చేద్దామన్నారు. సానుకూల దృక్పథంతో, సంతోషకర వాతావరణంలో, స్మార్ట్ గా పని చేద్దామని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్ఛాలు అందించి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల్లో చైతన్యం కలిగేలా విస్తృత ప్రచారం చేయండి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

కర్నూలు, సెప్టెంబర్ 13 (శ్రీచక్ర): నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు ప్రజల్లో చైతన్యం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. శనివారం నగరపాలక కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో ( సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచేందుకు "చివ టనీతీ ఐబీతీనినీనీశ్రీ" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా సామాజిక మాధ్యమాల ప్రభావితులు వినూత్నమైన, ఆకర్షణీయమైన పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో సరికొత్త ఆలోచనలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రభావితులను "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డును ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేస్తామన్నారు. తర్వాత అలాంటి వారిని మరింత ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. నగరాన్ని శుభ్రంగా, హరితంగా మార్చేందుకు ఇన్ఫ్లుయెన్సర్ల పాత్ర కీలకమన్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు గుర్తించే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నగరంలో రూ.88 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. బలమైన ప్రచారంతో యువతను ప్రేరేపించి, కొంత ఆలస్యమైనా లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. కర్నూలును ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో అందరూ కలసి కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఇటీవల రెండు నెలల్లో అమలు చేసిన సంస్కరణల్లో ఓపెన్ ఫోరం, సిడిడి వేస్ట్ మేనేజ్మెంట్, నైట్ శానిటేషన్, ఓపి విభాగం ఏర్పాటు, ఫీల్డ్ లెవెల్ మానిటరింగ్ కోసం నోడల్ ఆఫీసర్ల నియామకం వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. నగరంలో దాదాపు రూ.124 కోట్ల పెండింగ్ రెవెన్యూ వసూళ్లు ఉన్నాయని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా ప్రత్యేక ప్రచరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రభావితులు అఖిల్, అమీన్, కోమల్, నవీన్ రెడ్డి, రాఘవేంద్ర, సూర్యప్రకాష్, అక్బర్, సురేష్, నితిన్, సాయినాథ్, రషీద్, రాజేష్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలి

## రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్
## మంచిని గుర్తించి చెడు జర్నలిజం కు స్వస్తి పలకాలి
## ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్









కర్నూలు , సెప్టెంబర్ 13 (శ్రీచక్ర): సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. శనివారం మౌర్య హోటల్ లోని పరిణయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సి ఆర్ ప్రెస్ అకాడమీ మరియు ఏపీడబ్ల్యూజే సంయుక్తంగా కర్నూలు జిల్లా విలేకరుల పునఃశ్చరణ తరగతులు నిర్వహించిన సందర్భంగా ప్రారంభ సమావేశం లో మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ వంటి సాంకేతికత పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిందని, దీనిని జర్నలిజం రంగంలో వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడేలా సమాచారాన్ని అందించాలని కోరారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయం అని, యువ జర్నలిస్టులకు అనుభవం కలిగిన జర్నలిస్టులచే జర్నలిజం తరగతులు నిర్వహించడం వల్ల వృత్తిలో మెరుగుదల సాధించగలుతారని తెలిపారు..ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా లో ఇబ్బడి ముబ్బడిగా సమాచారం ఉంటోందని, అందులో కొంత అవాస్తవాలు కూడా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీడియా అకాడమిని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండు గా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీ లు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రికలో దాదాపు 30 సంవత్సరాలు పైగా జర్నలిస్ట్ గా పనిచేసి స్వర్గస్తులైన చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సి ఆర్ మీడియా అకాడమీ గా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. మనిషి ఎప్పటికీ నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఇంటర్నెట్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, తద్వారా ప్రజలందరూ జర్నలిస్టులుగా సమాచారాన్ని అందిస్తున్నారన్నారు. ఇందులో మంచి , చెడు రెండూ ఉన్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచిని ప్రజలకు తెలియజేయడంతో పాటు చెడును సరిదిద్దే దిశగా వార్తలను రాయడం జర్నలిస్టుల కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పునశ్చరణ తరగతులు జర్నలిస్టుల నైపుణ్యాలు పెంచడానికి, సమాజంలో పాజిటివ్ జర్నలిజం బలోపేతానికి ఉపయోగపడతాయని ఓ ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ తెలియజేశారు. షేక్ కరీముల్లా బృందం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం డెస్క్ కో ఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్ శిక్షణ ఇచ్చారు.సమావేశంలో సిఆర్ మీడియా అకాదమీ సెక్రటరీ మణిరామ్,ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొండప్ప, జాతీయ సభ్యులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కు ఘన స్వాగతం



రేణిగుంట,సెప్టెంబర్13(శ్రీచక్ర) : జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్,చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పార్లమెంటు సభ్యులు ఎం.గురుమూర్తి,కడియం కావ్య,టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ,శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితర అధికారులు లోక్ సభ స్పీకర్ కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## జాతీయ మహిళా సాధికారిత కు ఏర్పాట్లు పూర్తి: కమిషనర్ మౌర్య



తిరుపతి, సెప్టెంబర్ 13(శ్రీచక్ర)తిరుపతిలో 14,15 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుచానూరు మార్గంలోని రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సదస్సుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామని తెలిపారు. పార్లమెంటరీ అండ్ లెజిస్లేటివ్ కమిటీ సభ్యులకు అన్ని వసతి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి ఒక్క ప్రతినిధికి ప్రత్యేకంగా లైజన్ ఆఫీసర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తారని అన్నారు.చంద్రగిరికోటలోకూడా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## మంత్రి లోకేష్ కృషి అభినందనీయం :అన్నపూర్ణ



రామచంద్రపురం, సెప్టెంబర్ 13( శ్రీచక్ర)నేపాల్ లో ఆపదలో ఉన్న తెలుగు ప్రజలకు అండగా నిలవడం లో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, కార్థిక శాఖ్య మంత్రి వాశంశెట్టి సుబాష్ , రాష్ట్ర నాటక ఆకాడమీ డైరెక్టర్ పెంకి అన్నపూర్ణ సాంబశివరావు అన్నారు.ఈమేరకు వీరు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనంతపురంలో స్త్రీ శక్తి కార్యక్రమాన్ని సైతం రద్దు చేసుకొని తెలుగు ప్రజ రాష్ట్రానికి తీసు కొచ్చేందుకు లోకిష్ కృషి అమోఘమని ఈసందర్భంగా కొని యాడరు.

## రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కు శుభాకాంక్షలు తెలిపిన యాట్ల



రామచంద్రపురం, సెప్టెంబర్ 13( శ్రీచక్ర)బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య 72 వ జన్మదినం సందర్భంగా ఆయనకు రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్లనాగేశ్వరరావుజన్మదినంశుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన ఆర్ కృష్ణయ్యకు తాను దూరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.కృష్ణయ్య చేస్తున్న పోరాటాలకు బీసీ సంఘాలు ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటాయని నాగేశ్వరరావు ఈసందర్భంగా తెలియజేశారు.అదేవిదంగా ఆయన బిసిల పట్ల చేస్తున్న పోరాటాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఈసందర్భంగా యాట్ల కొనియాడారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు శీల విద్యార్థుల ఎంపిక





కాజులూరు, సెప్టెంబర్ 13( శ్రీచక్ర)రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటిలకు శీల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఈమేరకు విషయాన్ని హైస్కూల్ , ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తి,పిఇటి ఎన్ విఆర్ మూర్తి తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా ఆర్చరి క్రీడలో ఎంపికలు స్పోర్ట్స్ అథారిటీ కాకినాడ నందు గురువారం నిర్వహించారు. ఈపోటిల్లో శీల హైస్కూల్కు చెందిన 12 విద్యార్థులు పాల్గొనగా ఎంపికలలో శీల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచి అండర్ 17 బాలుర విభాగంలో కాకి పవన్ వెంకట బాలాజీ,అండర్ 17 బాలికల విభాగంలో బండారు హారిక,అండర్ 14 బాలుర విభాగంలో కునపురెడ్డి మధువీర్ గోచరన్, అండర్ 14 బాలికల విభాగంలో సకిలే కీర్తన, మొత్తం నాలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తి పేర్కొన్నారు. దీంతో తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన విద్యార్థులను, ఫీజికల్ డైరెక్టర్ టి ఎన్ వి ఆర్ మూర్తి ని ప్రధానోపాధ్యాయులు, ఎస్ యమ్ సి చైర్మన్ యమ్ దుర్గా శ్రీ, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు ఈసందర్భంగా అభినందించారు.

## జీమార్గం ద్వారా వివాదాలు పరిష్కారం

### లోక్ అదాలత్ చైర్మన్ వెంకటేశ్వరరావు



రామచంద్రపురం, సెప్టెంబర్ 13 (శ్రీచక్ర)వివాదాలను శాంతియుతంగా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం అని రామచంద్రపురం మండలం లోక్ అదాలత్ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు అన్నారు .శనివారం నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా న్యాయవాదులు, కక్ష దారులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం దీనికి చట్టబద్ధమైన హోదా ఉందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే తీర్పులు అంతిమమైనవి మరియు సివిల్ కోర్టు ఇచ్చే డిక్రీలుగా పరిగణించబడతాయని అన్నారు. కేసులు రాజీ పరిష్కారానికి మీడియేషన్ శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులను కూడా నియమించామన్నారు. ఈ లోకాదులకు సివిల్ కేసులు 17 క్రిమినల్ కేసులు 126 మొత్తం కలిపి 143 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు . వీటి విలువ 1, 42 , 78,311 రూపాయలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి .నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉండవల్లి గోపాలరావు ,బొడ్డు వరాహ నరసింహమూర్తి ,ట్రెజరర్ చింత పల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకటరమణ ,పలివెల సత్యనారాయణ ,సీనియర్ న్యాయవాదులు ఆర్ వి జి సుబ్బారావు,ఆర్ ఆర్ కే, పి జానకి ,ఎల్వీ కమల్ కుమారీ , సూరంపూడి సత్యనారాయణ, సన్నపు బాలసుబ్రమణ్యం కుమారస్వామి దోమలపాటి సత్యనారాయణ బండి శ్రీనివాసరావు, కేవీ సత్యనారాయణ, తదితర న్యాయవాదులు, లోకల్ సిబ్బంది సుభాషిని, గోపాలకృష్ణ ,వాసు, కక్షిదారులు పాల్గొన్నారు

## యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

### మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,సెప్టెంబరు13 శ్రీచక్ర) రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు- మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

### జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

### ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి

వాషింగ్టన్,సెప్టెంబర్13( రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు.

## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

### ధృవీకరించిన డిజిపి జితేందర్

హైదరాబాద్,సెప్టెంబర్13( శ్రీచక్ర): మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్‌ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

### ఏడుగురు నిందితుల అరెస్ట్

### కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు

హైదరాబాద్,సెప్టెంబర్13( శ్రీచక్ర): శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

### ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

వరంగల్,సెప్టెంబర్13( శ్రీచక్ర) వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది

## వనదుర్గ ఆలయానికి వరదపోటు

### మరోమారు ఆలయం మూసివేత

మెదక్,సెప్టెంబరు13( శ్రీచక్ర): జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

## ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో తేడాలు

### రియల్టర్ శ్రీకాంత్ రెడ్డి హత్యపై పోలీసులు

హైదరాబాద్,సెప్టెంబరు13 ( శ్రీచక్ర) కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్‌కు చెందిన డానియల్, ధన్‌రాజ్‌లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు . వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్లు- ఉన్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

# ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై తొలిసారి ఆడనున్న ఐదుగురు భారత ఆటగాళ్లు?

ఆపరేషన్ సిందూర్ తర్వాత, పాకిస్తాన్‌తో భారతదేశం పాల్గొనడంపై సందేహాలు తలెత్తడంతో, ఆసియా కప్ 2025 అనిశ్చితిని ఎదుర్కొంది. చివరికి, భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిమానులు ఈ పోరును చూడబోతున్నారు. ఈ మ్యాచ్ కోసం ఇంకా టీమ్ ఇండియాను ప్రకటించలేదు. భారత జట్టులో ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌లో ఈ ఆటగాళ్లకు పాకిస్తాన్‌తో ఆడే అవకాశం లభించవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య 2012-13 నుంచి ఎలాంటి



ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ, ఆసియా ఈవెంట్స్‌లో మాత్రమే జరుగుతాయి. దీని కారణంగా, భారత జట్టులో చేరిన యువ ఆటగాళ్లు ఇప్పటివరకు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ఆటగాళ్లలో భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజు శాంసన్, జితేశ్ శర్మ పేర్లు ఉన్నాయి. వీరితో పాటు తిలక్ వర్మ, రింకు సింగ్ కూడా పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. భారతదేశానికి చెందిన ఈ ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురికి ఆసియా కప్ మొదటి మ్యాచ్‌లో అవకాశం లభించింది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ యూఏఈతో జరిగిన ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఉన్నారు. ఒకవేళ టీమ్ ఇండియా పాకిస్తాన్‌తో జరిగే ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఎలాంటి మార్పులు చేయకపోతే, ఈ ఆటగాళ్లు పాకిస్తాన్‌తో తమ కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడతారు. అదే సమయంలో రింకు సింగ్, జితేశ్ శర్మలు వేచి చూడాల్సి ఉంటుంది. పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెప్టెంబర్ 14న మ్యాచ్‌కు ముందే ప్రకటించవచ్చు. ఆసియా కప్ 2025 టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. అదే సమయంలో భారత జట్టులో శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్ ఇద్దరు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో %వాణ×% మ్యాచ్‌లు ఆడారు, కానీ టీ20లో ఇంతకు ముందు పాకిస్తాన్‌తో ఎప్పుడూ ఆడలేదు. సెప్టెంబర్ 14న గిల్, కుల్దీప్ పాకిస్తాన్‌తో తొలి టీ20 మ్యాచ్ ఆడవచ్చు. భారత స్పిన్నర్లు, ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ , వరుణ్ చక్రవర్తి పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బంది పెడతారని వసీం అక్రమ్ హెచ్చరిస్తున్నారు. "పాకిస్తాన్ మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ భారత స్పిన్నర్లతో ఇబ్బంది పడుతుంది. జస్ప్రీత్ బుమ్రాను భయంకరంగా కనిపించవచ్చు కానీ, కానీ వరుణ్, కుల్దీప్ వంటి వారు బ్యాటర్లను ఇబ్బంది పెట్టవచ్చు. బంతి పిచ్ అయిన తర్వాత ఒక బ్యాటర్ బంతిని రీడ్ చేస్తున్నాడంటే ఏమి జరుగుతుందో తెలియదని అర్థం" అని చెప్పారు. పాకిస్తాన్ లాగానే భారతదేశం కూడా 2025 ఆసియా కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడినప్పటికీ, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు కుల్దీప్ యాదవ్ ఎంత ఇబ్బందికరంగా ఉంటాడో చూపించడానికి ఇది సరిపోతుంది.భారత 11 ఇదే కావచ్చు: అభిషేక్ శర్మ - ఓపెనర్, శుభ్‌మన్ గిల్ - ఓపెనర్, తిలక్ వర్మ - బ్యాటర్, సూర్యకుమార్ యాదవ్ - బ్యాటర్, సంజు సామ్సన్ - కీపర్-బ్యాటర్, హార్దిక్ పాండ్యా - ఆల్ రౌండర్, శివమ్ దూబ్టే - ఆల్ రౌండర్, అక్షర్ పటేల్ - స్పిన్నర్, వరుణ్ చక్రవర్తి - స్పిన్నర్, కుల్దీప్ యాదవ్ - స్పిన్నర్ , జస్ప్రీత్ బుమ్రా - పేసర్.బెంచ్: అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రింకు సింగ్, జితేష్ శర్మ.

# మ్యాచ్ పైనే ఫోకస్ పెట్టండి

## టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్

ఆసియా కప్‌లో భాగంగా దుబాయ్ వేదికగా ఆదివారం భారత్- పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందే వాతావరణం అంతటా వేడెక్కింది. ఈ ఏడాది ఏప్రిల్?లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఇరుజట్లు తలపడడం ఇదే తొలిసారి. ఇప్పటికీ రెండు దేశాల మధ్య వివాదాలు సద్దుమణగలేదు. ఇలాంటి పరిస్థితిలో పాకిస్థాన్‌తో భారత్? క్రికెట్ ఆడకూడదని అనేక మంది అభిమానులు, నెటిజన్లు డిమాండ్ చేశారు. బాయ్?కాట్ అంటూ ట్రెండ్ కూడా చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ ఈ వ్యవహారంపై స్పందించాడు. టీమ్ఇండియా ప్లేయర్లు క్రికెట్‌పై మాత్రమే దృష్టి సారించాలని, మిగిలిన ఏ విషయాలను పట్టించుకోకూడదని బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ స్పష్టం చేశారు. "బీసీసీఐ ప్రభుత్వ నిర్ణయంతో పూర్తిగా ఏకీభవించింది. పాక్?తో మ్యాచ్ గురించి బోర్డు క్లారిటీ ఇచ్చినప్పటి నుంచీ మా దృష్టి మ్యాచ్‌పై మాత్రమే ఉంది. భారత్- పాక్? మ్యాచ్? ఎల్లప్పుడూ ఆసక్తికరమే. ప్లేయర్లు కూడా మైదానంలో ఆటపైనే మొత్తం ఫోకస్ పెట్టాలి. మిగతా విషయాలేవీ పట్టించుకోకూడదు" అని కోటక్ చెప్పారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్లూ దూకుడుగానే ఉంటామని అన్నారు. ఉగ్రదాడి తర్వాత తొలిసారి మ్యాచ్ ఉన్నందున సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అలాగే దీనిపై భిన్నమైన డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్ర క్రీడా శాఖ మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్?ను కూడా మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన, ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే టోర్నమెంట్లను బహిష్కరించలేమని అనురాగ్ ఠాకూర్ వివరించారు. "ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే మల్టీనేషనల్ టోర్నమెంట్లలో మన మ్యాచుల్లో కచ్చితంగా పాల్గొనాలి. ఒకవేళ అలా ఆడకుండా తప్పుకుంటే, ఆ దేశాల జట్లను ఆ టోర్నీ నుంచి ఎలిమినేట్ చేస్తారు. అంతేకాదు మన ప్రత్యర్థి జట్టుకు పాయింట్లు ఇచ్చేస్తారు. అయితే టీమ్ఇండియా ఎట్టి పరిస్థితుల్లోనూ పాక్?తో ద్వైపాక్షిక సిరీస్?ల్లో ఆడదు.



భారత్‌పై పాకిస్థాన్ ఉగ్రవాద దాడులు ఆపే వరకు టీమ్ఇండియా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకూడదని మేం ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం" అని ఠాకూర్ అన్నారు.కాగా, ఈ టోర్నీలో తొలి మ్యాచ్?లో యూఏఈపై భారీ విజయం సాధించిన యువ భారత్ జోష్?మీదుంది. అభిషేక్ శర్మ, శుబ్?మన్ గిల్, తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్య కుమార్, దూబే, రింకూ లాంటి ఆటగాళ్లతో టీమ్ఇండియా ఫుల్ స్ట్రాంగ్?గా ఉంది. బుమ్రా, కుల్దీప్, అక్షర్, వరుణ్ లాంటి ప్లేయర్లతో బౌలింగ్ లైనప్ కూడా బలంగా ఉంది. అన్ని విభాగాల్లో భారత్ పటిష్ఠంగా ఉంది.భారత్- పాక్ చివరిసారిగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో దిగిన భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఛేజింగ్?లో విరాట్ కోహ్లీ (100లి పరుగులు) సెంచరీతో అలరించగా, శ్రేయస్ అయ్యర్ (56 పరుగులు) రాణించాడు.

# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం

## టీ20ఐలో అత్యధిక స్కోరు

## జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం



సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్?లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్?లో భాగంగా రీసెంట్?గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్?తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి.మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్?లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్?కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్?తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్?లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్చ్యూన్? బౌలింగ్?లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులులి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41లి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు %జం% గాంబియా), నేపాల్ (314/3 %జం% మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయియి ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది.కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్?పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్?తో బ్రేక్ చేసింది. ఇదివరకు ఈ లిస్ట్?లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్?పై టీమ్ఇండియా 297 పరుగులు చేసింది.

# కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్ కోసం భారత క్రికెట్ జట్టు కొత్త ఫీల్డింగ్ వ్యూహాన్ని అమలు చేయనుంది. ఈ వ్యూహం పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లకు సవాల్‌గా మారుతుందని భావిస్తున్నారు. మైదానంలో ఖాళీలను తగ్గించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్ ను ప్రవేశపెట్టారని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. బ్యాటింగ్ నెట్స్ కు దూరంగా గోల్ పోస్ట్ పరిమాణంలో భద్రతా వల ఉన్న గోల్ కీపర్ డ్రిల్ లాంటిదని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ డ్రిల్ లో కొత్త బంతులు ఉంటాయి. ఎందుకంటే, అవి వేగంగా ప్రయాణిస్తాయి. ప్రతి క్రీడాకారుడు ఐదు క్యాచ్ ల రెండు సెట్లను పూర్తి చేస్తూ తమ లక్ష్యాన్ని కాపాడుకోవాలి. ఈ డ్రిల్ లో ఆటగాళు ్ళ గార్డ్ లను మార్చుకుంటూనే ఉన్నారు. హార్దిక్ పాండ్యా ఒక మిస్ తో, తరువాత ఒక బ్లైండర్ తో ఈ డ్రిల్ ను ప్రారంభించాడు. హార్దిక్ తన కోటాను పూర్తి చేయడానికి మరో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. అతని ప్రయత్నం శివం దుబేను కూడా ఆకట్టుకుంది. శుభ్‌మాన్ గిల్, రింకు సింగ్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. గిల్ నాలుగు పూర్తి స్థాయి క్యాచ్‌లు పట్టాడు. ఫీల్డింగ్ కోచ్ నుంచి ప్రశంసలు కూడా పొందాడు. రింకు తన మొదటి సెట్‌లో ఇబ్బంది పడ్డాడు. కానీ, రెండవ సెట్‌లో గిల్ సహాయంతో తిరిగి పుంజుకున్నాడు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ




ఇద్దరూ తమ తమ ప్రయత్నాలలో చాలా ఆకట్టుకున్నారు. ప్రాక్టీస్ లో జట్టును రెండు గ్రూపులుగా విభజించారు. వారికి మూడు లక్ష్యాలను ఛేధించడానికి ఛాన్స్ ఇచ్చారు. లక్ష్యాన్ని ఛేధించిన మొదటి వ్యక్తి శివం దుబే అయినప్పటికీ, చివరికి డ్రిల్ గెలిచింది రింకు. ఆ తరువాత ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ అతనికి పతకాన్ని ప్రదానం చేశాడు. అంతకుముందు, భారత కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లె రౌక్స్ బ్రోంకో టెస్ట్ గురించి మాట్లాడారు.బీసీసీఐ వీడియోలో రౌక్స్ మాట్లాడుతూ, "ఈరోజు మేం చేసిన పరుగు బ్రోంకో పరుగు. ఇది కొత్త పరుగు లేదా కొలత కాదు. ఇది వివిధ క్రీడా కోడ్‌లలో సంవత్సరాలుగా ఉంది. ఇది మేం జట్టు వాతావరణంలో తాజాగా ప్రవేశపెట్టాం. ఇది రెండు రెట్లు ఉపయోగపడుతుంది. "ఇది ఒక ఫీల్డ్ టెస్ట్. మేం దీన్ని ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రదేశంలోనైనా, ఏ మైదానంలోనైనా చేయవచ్చు. ఇది ఆటగాళ్లు కొన్నిసార్లు తమను తాము అంచనా వేసుకోవడానికి అనుమతిస్తుంది. కాబట్టి ఇది చాలా క్రియాత్మక పరీక్ష, ఏ ప్రదేశంలోనైనా చేయవచ్చు" అని ఆయన జోడించారు.

# నేడు ఇండియా, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్

## 2025 ఆసియా కప్‌లో జరగనున్న కీలక పోరు

## ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్రికెట్ అభిమానులు


2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, ఇది భావోద్వేగాలు, ప్రతిష్టకు సంబంధించిన యుద్ధం.





ప్రపంచం మొత్తం ఈ గొప్ప మ్యాచ్‌పై దృష్టి పెట్టింది. అయితే, దుబాయ్ వాతావరణం ఈ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుందా అనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. దుబాయ్ ఎడారి ప్రాంతం కాబట్టి, సహజమైన తుఫానులు వచ్చే అవకాశం లేదు. అయితే, సెప్టెంబర్ 14న భారత్-పాకిస్తాన్ మధ్య జరగనున్న మ్యాచ్ మాత్రం ఎడారి తుఫాను లాంటి ఉత్కంఠను రేపనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరగనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మ్యాచ్ రోజు దుబాయ్‌లో వాతావరణం వేడిగా, పూర్తిగా స్పష్టంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మ్యాచ్ రోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత సుమారు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చని అంచనా. ఇది ఆటగాళ్లకు ఒక పెద్ద సవాలును విసరవచ్చు. పగటిపూట చాలా వేడిగా ఉంటుంది.. అయితే సాయంత్రం అయ్యేసరికి ఉష్ణోగ్రత తగ్గుతుంది. సాయంత్రం ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చు, ఇది ఆటగాళ్లకు కొద్దిగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, టెంపరేచర్ చాలా ఎక్కువగా ఉండటం వల్ల ఆటగాళ్లు తీవ్రమైన అలసట, చెమటతో ఇబ్బంది పడవచ్చు. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం.మ్యాచ్ సమయంలో వర్షం పడే అవకాశం దాదాపుగా లేదు. వర్షం పడే అవకాశం కేవలం 4% మాత్రమే ఉంది. ఆకాశం పూర్తిగా స్పష్టంగా ఉంటుంది. మ్యాచ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందని ఆశిస్తున్నారు. రెండు జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ను చూడాలనుకునే అభిమానులకు ఇది పెద్ద ఊరట. మొత్తం మీద దుబాయ్‌లో వాతావరణం ఈ గొప్ప క్రికెట్ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుంది. దీనివల్ల అభిమానులు ఒక అద్భుతమైన ఆటను చూడగలరు.భారత కాలమానం ప్రకారం.. భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌ను భారతదేశంలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. అలాగే, సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్‌ను చూడవచ్చు.

# ఫైనల్ చేరిన జైస్మిన్, నుపుర్

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జైస్మిన్ లాంబోరియా, నుపుర్ షెరాన్ దుమ్మురేపారు. అద్వితీయమైన ప్రదర్శనతో ఫైనల్ దూసుకెళ్లి బంగారు పతకానికి అడుగు దూరంలో నిలిచారు. శుక్రవారం జరిగిన మహిళల 57 కేజీల సెమీఫైనల్లో జైస్మిన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా(వెనిజువెలా)ను ఓడించింది. ఫైనల్లో ఆమె పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జులియా(పోలెండ్)తో తలపడనుంది. 80 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్లో నుపుర్ షెరాన్ 5-0తో డుజ్గస్ సెమ(తుర్కియే)ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన నుపుర్ ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్‌లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. మరోవైపు మీనాక్షి హుడా స్ఫూర్తిదాయక ప్రదర్శనతో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసింది. 48 కేజీల క్వార్టర్ ఫైనల్లో అండర్ 19 ప్రపంచ ఛాంపియన్ అలిస్ పామ్‌ఫెరి(ఇంగ్లండ్)ను మీనాక్షి చిత్తు చేసింది. ఈ బౌట్లో తన ఎత్తును అడ్వాంటేజ్‌గా మార్చుకుంది. బ్యాక్‌ఫుట్‌పై ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి పంచ్‌లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో స్థానం కోసం అల్టాంట్(మంగోలియా)తో భారత బాక్సర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల్లో జాదుమణి సింగ్ పోరాటం క్వార్టర్స్‌లోని ముగిసింది. 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ సాన్ జార్(కజకిస్తాన్) చేతిలో జాదుమణి ఓటమిపాలయ్యాడు. దాంతో పురుషుల్లో భారత్ పోరాటం ముగిసింది. 2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించకపోవడం ఇదే తొలిసారి.







# ఎక్కువగా నీరు తాగుతున్నారా? అధిక హైడ్రేషన్ ఎంత ప్రమాదమంటే..



ఆరోగ్యంగా ఉండటానికి, రోజంతా పుష్కలంగా నీరు తాగడం మంచిది . కానీ, ఎక్కువ నీరు తాగడం.. శరీరానికి చాలా తక్కువ నీరు తాగినంత ప్రమాదకరమని మీకు తెలుసా? ఇటీవల, ఎక్కువ నీరు తాగడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతింటుందని, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరించారు. శరీర అవసరాల కంటే ఎక్కువగా నీరు తాగడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుందని, మెదడుపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు వివరించారు.

నీరు తాగడం ఎందుకు ముఖ్యం ?శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి నీరు చాలా ముఖ్యం. ఇది విషాన్ని బయటకు పంపడంలో, జీర్ణక్రియను సరిగ్గా నిర్వహించడంలో, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడుతుంది. కానీ, మనం అవసరమైన దానికంటే ఎక్కువ నీరు తాగినప్పుడు, శరీరంలో సోడియం స్థాయి తగ్గుతుంది. దీనిని వైద్య పరిభాషలో హైపోనాట్రేమియా అంటారు. దీని వల్ల అలసట, మైకము, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు.

ఎంత నీరు తాగడం మంచిది ?

ఒక వ్యక్తి ఎంత నీరు తాగాలి అనేది అతని వయస్సు, బరువు, కార్యాచరణ, వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఒక రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు సరిపోతుందని భావిస్తారు. కానీ ఎవరైనా ఎక్కువగా చెమటలు పడుతుంటే లేదా చాలా చురుకుగా ఉంటే , అతనికి కొంచెం ఎక్కువ అవసరం కావచ్చు. శీతాకాలంలో లేదా తక్కువ చురుకుగా ఉన్నవారికి తక్కువ నీరు అవసరం.

ఎక్కువ నీరు తాగడం వల్ల కలిగే నష్టాలు

మూత్రపిండాలపై ఒత్తిడి: అధిక నీరు మూత్రపిండాలను మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుంది.

రక్తపోటు అసమతుల్యత: అధిక హైడ్రేషన్ వల్ల ఎలక్ట్రోలైట్ అసమతుల్యత కారణంగా రక్తపోటు హెచ్చుతగ్గులకు కారణమవుతుంది.

మెదడుపై ప్రభావం: పరిశోధన ప్రకారం, అదనపు నీరు మెదడు కణాలను ఉబ్బి , తలనొప్పి, గందరగోళానికి కారణమవుతుంది.

మీరు ఎక్కువగా నీరు తాగుతున్నారని ఏ సంకేతాల ద్వారా అర్థం చేసుకోగలరు?

తరచుగా మూత్రవిసర్జన

చేతులు, కాళ్ళలో వాపు

నిరంతర అలసట లేదా తలతిరగడం

తలలో భారంగా అనిపించడం

ఆరోగ్యకరమైన రీతిలో నీరు తాగడానికి చిట్కాలు

బలవంతంగా కాకుండా, దాహం వేసినప్పుడు మాత్రమే నీరు తాగాలి

ఒకేసారి ఎక్కువ నీరు తాగకండి, రోజంతా కొద్ది కొద్దిగా తాగండి . అతిగా తాగకుండా ఉండండి.

# జ్వరం వచ్చినప్పుడు కాఫీ ఎందుకు తాగకూడదు?




మారుతున్న వాతావరణం కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం రోజురోజుకూ పెరుగుతోంది. అందువల్ల, చాలా మందికి జ్వరం, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. జ్వరం వచ్చినప్పుడు, సహజంగానే ఏమీ తినాలని అనిపించదు, కాబట్టి ఈ సమయంలో చాలా మంది టీ లేదా కాఫీ తాగాలని అనుకుంటారు. అయితే, జ్వరం వచ్చినప్పుడు కాఫీ తాగవచ్చా? కాఫీ తాగితే ఏమవుతుంది? దీని గురించి నిపుణులు ఏమంటున్నారు? అనే విషయాలను తెలుసుకుందాం.కాఫీ తాగవచ్చా?జ్వరం వచ్చినప్పుడు, శరీరం సహజంగానే అలసిపోతుంది. ఈ సమయంలో మీ శరీరానికి విశ్రాంతి అవసరం. అలాంటప్పుడు కాఫీ తాగితే, దానిలోని కెఫిన్ శరీరాన్ని అప్రమత్తంగా ఉంచుతుంది. కాఫీ, టీ వంటి పానీయాలు తాగడం వల్ల శరీరంపై వ్యతిరేక ప్రభావం ఉంటుంది. ఈ కాఫీలోని కెఫిన్ నిద్ర పట్టకుండా చేస్తుంది. ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కూడా కారణమవుతుంది. ఆరోగ్యం క్షీణించినప్పుడు, హైడ్రేషన్‌ను నిర్వహించడం చాలా ముఖ్యం. ఈ కారణంగా, జ్వరంగా ఉన్నప్పుడు కాఫీ తాగడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.జ్వరం వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, నిద్రను ప్రోత్సహించే పోషకమైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. సులభంగా జీర్ణమయ్యే ఆహారాలు తినడం, గోరువెచ్చని నీరు లేదా గంజి తాగడం అలవాటు చేసుకోండి. వీలైనంత వరకు కెఫిన్ ఉన్న పానీయాలను తీసుకోవడం మానుకోండి అని నిపుణులు అంటున్నారు.

# విదేశీ పళ్లు మంచివేనా..



మన మార్కెట్లలో విదేశీ ఆపిల్స్, విదేశీ జామపళ్ళు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పండ్లలో పోషక విలువలు సాధారణంగానే ఉంటాయా? వీటిని తినడం వల్ల కలిగే లాభ నష్టాలు ఏమిటి?ఇటీవలి కాలంలో విదేశీ ఆపిల్స్, విదేశీ జామపళ్ళు మన మార్కెట్లలో ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. చూడటానికి ఆకర్షణీయంగా, నిల్వకాలం ఎక్కువగా ఉండటం, సీజన్‌కి సంబంధం లేకుండా ఏ కాలంలోనైనా లభించడం వల్ల వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అన్ని పండ్లలానే ఈ పండ్లలో కూడా విటమిన్లు, ఖనిజాలు, పీచుపదార్థాలు, యాంటీఆక్సిడెంట్స్ లాంటి పోషకాలు ఉంటాయి.ఉదాహరణకు ఆపిల్‌లో విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ ఎక్కువగా ఉండి రోగనిరోధక శక్తి పెంచుతుంది, జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. అలాగే జామలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియం అధికంగా ఉండడం వల్ల కళ్ళ ఆరోగ్యం, చర్మం, జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఈ కారణంగా విదేశీ పండ్లు కూడా ఆరోగ్యానికి కొంతవరకు ప్రయోజనకరమే. రవాణా, కోల్డ్ స్టోరేజ్ కారణంగా సహజమైన రుచి, కొంతమేర పోషకాలు కూడా తగ్గిపోవడం సాధారణం. అందువల్ల విదేశీ పండ్లను తరచుగా తినడం కన్నా మన సీజనల్ స్థానిక పండ్లకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. బొప్పాయి, అరటిపండు, నేరేడు, అంజీర, అల్బుకార, ద్రాక్ష, బత్తాయి, జామ, దానిమ్మ లాంటి పండ్లు తాజాగా లభించడంతో పాటు తక్కువ రసాయనాల వాడకం ఉంటాయి. ఇవి మన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండటం వల్ల శరీరం సులభంగా జీర్ణించుకుంటుంది. విదేశీ పండ్లు అప్పుడప్పుడు తినవచ్చు కానీ స్థానిక సీజనల్ పండ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మరింత ప్రయోజనకరం.ఈ మధ్య కాలంలో వాపు గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. వాపును తగ్గించే ఆహార పదార్థాల గురించి వివరించండి.– కోమలి, నర్సీపట్నంయాంటీఇన్‌ఫ్లమేటరీ ఫుడ్స్ అనేవి శరీరంలో వచ్చే వాపు తగ్గించడానికి సహా యపడే ఆహారాలు. శరీరానికి వాపు అనేది సహజ రక్షణ ప్రక్రియ. అయినా, అది ఎక్కువ కాలం కొనసాగితే కీళ్ల నొప్పులు, గుండె సమస్యలు, షుగర్, చర్మ సమ స్యలు లాంటి దీర్ఘకాలిక జబ్బులకు కారణమవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఆహారపు అలవాట్లలో మార్పు ముఖ్యం. సహజంగానే ఆకర్షణీయమైన వర్ణాల్లో ఉండే పండ్లు, కూరగాయల్లో యాంటీఇన్‌ఫ్లమేటరీ పదార్థాలు అధికంగా ఉంటాయి.జామ, ద్రాక్ష, దానిమ్మ, నారింజ లాంటి పండ్లు, పాలకూర, గోంగూర, టమాటా లాంటి ఆకుకూరలు, కూరగాయలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయి. బాదం, ఆక్రోటు, అవిసె గింజలు, చియా సీడ్స్ లాంటి పప్పులు, విత్తనాలలో ఉండే విట మిన్ ఏ, విటమిన్ ఇన్‌ఫ్లమేషన్ తగ్గించేందుకు తోడ్పడతాయి. అల్లం, వెల్లుల్లిలాంటి మసాలాలలో సహజమైన శక్తిమంతమైన యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అదనంగా గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ కూడా ఉపయోగకరమని చెప్పవచ్చు. ఇలాంటివాటిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరంలోని వాపు, కీళ్ల నొప్పులు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగవ్వడంతో పాటు మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుంది.ఉప్పు లేని ఆహారాన్ని ఊహించలేం. ఆహార పదార్థాల్లో ఉప్పునకు బదులుగా వేరే ఏదైనా ఉపయోగించవచ్చా?– లక్ష్మణ్, కాకినాడమన రోజువారీ ఆహారంలో ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ అవసరానికి మించి ఎక్కువగా ఉప్పు తీసు కోవడం వల్ల రక్తపోటు, గుండె, కిడ్నీ తదితర జబ్బులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఉప్పును పూర్తిగా మానేయడం చాలా మందికి కష్టం, ఎందుకంటే రుచి తగ్గినట్టు అనిపిస్తుంది. అయితే ఉప్పు రుచి తగ్గినప్పుడు దానికి బదులుగా వంటకాల్లో నిమ్మరసం, వెనిగర్, టమాటా రసంలాంటి పదార్థాలు వేస్తే ఆహారానికి పులుపు రుచి వస్తుంది. అలాగే కొత్తిమీర, పుదీనా, తులసి ఆకులు, కరివేపాకు లాంటివి ఆహారానికి సహజమైన సువాసన, రుచిని ఇస్తాయి. అల్లం, వెల్లుల్లి, మిరియాలు, జీలకర్ర, మిర్చి పొడి, దాల్చిన చెక్క లాంటి మసాలాలు కూడా వంటకానికి ప్రత్యేకమైన రుచిని ఇస్తాయి.వీటిని సరైన మోతాదులో వాడితే ఉప్పు తగ్గించినా ఆహారం రుచి తగ్గదు. అంటే, ఉప్పును పూర్తిగా మానేయక పోయినా, దాని వినియోగాన్ని తగ్గించడం కోసం సహజమైన రుచి కలిగించే పదార్థాలు వాడవచ్చు. ఇలా చేస్తే ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఆహారాన్ని వండేప్పుడే ఉప్పు వెయ్యకుండా తినేముందు కొద్ది మోతాదులో ఉప్పు చల్లుకొని తినడం వల్ల రోజూ తీసుకొనే ఉప్పు పరిమాణాన్ని నియంత్రించొచ్చు.

# బీపీ తక్కువగా.. బ్లడ్ షుగర్ ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించండి.. లేకపోతే..



డయాబెటిస్ అనగానే మనలో చాలా మందికి రక్తంలో అధిక చక్కెర స్థాయిలు గుర్తొస్తాయి. కానీ ఇలాంటి వాళ్లల్లో ఒక్కోసారి బీపీ తక్కువయ్యే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండింటి కాంబో ప్రమాదాల ముప్పును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి, బీపీ తగ్గడానికి వెనక కొన్ని కీలక మార్పులు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు షుగర్ లెవెల్స్ పెరిగినప్పుడు..సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం.. ఈ అదనపు చక్కెరను వదుల్చుకునేందుకు ప్రయత్నిస్తుంది. దీంతో మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. ఈ క్రమంలో శరీరం నుంచి అధికంగా నీరు బయటకుపోతుంది. ఈ క్రమంలో రక్తంలో కూడా నీరు తగ్గి బీపీ తగ్గుతుంది. చివరకు రోగులు డీహైడ్రేషన్ బారిన పడతారని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి, మెదడుకు ఆక్సిజన్, ఇతర పోషకాలు అందక రోగులు నిరసనపడతారు. కొందరిలో తలతిరుగుతున్నట్టు అనిపించడం, నీరసం, చూపు మసకబారినట్టు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సందర్భాల్లో కొందరు మూర్ఛపోతారు కూడా డయాబెటిస్ రోగుల్లో కొందరికి అటానమిక్ న్యూరోపతి అనే మరో సమస్య కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ఉన్న వాళ్లల్లో నాడులు దెబ్బతిని బీపీపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో అకస్మాత్తుగా లేచినా, కూర్చొన్నా బీపీలో మార్పులు వచ్చి తలతిరగటం, మూర్ఛపోవడం వంటి సమస్యలు ఉంటాయి. వృద్ధుల్లో ఇలాంటి సమస్యలు ఉంటే వారు కింద పడి ఎముకలు విరిగే ప్రమాదం కూడా ఎక్కువవుతుంది ఇది గుండె, ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. కాబట్టి, డయాబెటిక్ రోగులు బీపీ నియంత్రణ కోసం తగినంత నీరు తాగాలి. నిత్యం, బీపీ, చక్కెర స్థాయిలపై ఓ కన్నేసి ఉంచాలి. సడెన్‌గా లేవడం, కూర్చోవడం వంటివి చేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, బీపీ పడిపోయి తలతిరుగుతున్నట్టు, మూర్ఛపోతున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు.

# బీ కేర్ ఫుల్.. ఈ అలవాట్లు జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి


జీర్ణవ్యవస్థ అనేది ఆహారాన్ని శరీరం ఉపయోగించుకోగల పోషకాలుగా విడగొట్టే అవయవాల సమూహం. ఇది నోరు, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు వంటి భాగాలను కలిగి ఉంటుంది, ఇవి ఆహారాన్ని జీర్ణం చేసి, పోషకాలను గ్రహించి, వ్యర్థాలను విసర్జించడానికి సహాయపడతాయి. కానీ, జీర్ణవ్యవస్థ చెడిపోవడం వల్ల మనం చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అయితే, మన అలవాట్లలో ఏది జీర్ణవ్యవస్థ చెడిపోవడానికి కారణమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..జంక్ ఫుడ్సక్రమంగా తినకపోవడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి జీర్ణక్రియ లేదా గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. సమయానికి తినకపోవడం వల్ల కడుపులో భారం, అసౌకర్యం కలుగుతుంది. జంక్ ఫుడ్, వేయించిన ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఉబ్బరం లేదా మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. ఇది దీర్ఘకాలంలో తీవ్రమైన జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.ఆహారం తినకపోడంరాత్రి పడుకునే ముందు ఆహారం తినడం వల్ల కడుపులో జీర్ణక్రియ సరిగ్గా జరగదు. ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. కడుపులో మంటను కలిగిస్తుంది.నూనె అధికంగా తీసుకోవడంనూనె, సుగంధ ద్రవ్యాలు అధికంగా తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, గ్యాస్, అజీర్ణం పెరుగుతాయి. ఈ అలవాటును పదే పదే కొనసాగించడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి కడుపు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది.



నీరు లేకపోవడంనీరు లేకపోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. రోజంతా తగినంత నీరు తాగకపోవడం వల్ల ఉబ్బరం, కడుపులో అసౌకర్యం కలుగుతుంది.ఒత్తిడి, ఆందోళనఅధిక ఒత్తిడి, ఆందోళన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీని కారణంగా కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, గ్యాస్ వంటి సమస్యలు సర్వసాధారణం అవుతాయి.వ్యాయామం చేయకపోవడంకూర్చోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది బరువు పెరగడానికి దారితీయడమే కాకుండా మలబద్ధకం, కడుపులో భారం వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.

# ఇలాంటి వాళ్లకు రాత్రి పూట గుండె పోటు రిస్క్ రెట్టింపు.. ఎందుకో వివరించిన డాక్టర్


రాత్రి పూట గుండె పోటు రిస్క్ పెరుగుతుందా? అంటే అవుననే అంటున్నారో డాక్టర్. ఇందుకు గల కారణాలను కూడా వెల్లడించారు. డా. డిమిత్రీ యారనావ్ అనే కార్డియాలజిస్టు సోషల్ మీడియాలో ఈ విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా ఎటువంటి ట్రీట్‌మెంట్ తీసుకోని బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తుల్లో ఈ ముప్పు రాత్రి వేళ రెండింతలు అవుతుందని వివరించారు. సమయానికి ఈ ఔషధాలు తీసుకోని వాళ్లల్లో కూడా రాత్రి వేళ ఈ ముప్పు పెరుగుతుందని తెలిపారుడా. డిమిత్రీ తెలిపిన దాని ప్రకారం, హార్ట్ ఎటాక్ అకస్మాత్తుగా వస్తుందని అనుకుంటే పొరపాటు పడ్డట్టే. గుండె పోటు రిస్క్ అత్యధికంగా తెల్లవారుజామున ఉంటుంది. ఈ సమయంలో ఒంట్లో కార్టిసాల్ హార్మోన్ పతాకస్థాయికి చేరుతుంది. రక్తనాళాలు కుంచించుకుపోయి బీపీ పెరుగుతుంది. బీపీ రోగులకు ఇలాంటి పరిస్థితుల్లో ముప్పు మరింతగా పెరుగుతుంది. బీపీ మందులు సరైన సమయంలో తీసుకోకపోయినా, లేక మందులు వేసుకోవడం మర్చిపోయినా తెల్లవారుజామున హార్ట్ ఎటాక్ ముప్పు మరింత ఎక్కువగా అవుతుంది షుగర్ వ్యాధి నియంత్రణలో లేని వారిలో రక్తనాళాల్లో పేరుకున్న ప్లాక్స్ ఈ సమయంలో ప్రాణాంతకంగా మారుతాయి.నిపుణులు చెప్పేదాని ప్రకారం, బీపీ ఔషధాలను ఉదయం పూట కంటే రాత్రివేళ తీసుకుంటే బెనిఫిట్ మరింత ఎక్కువగా ఉంటుందట. స్పెయిన్‌లో సుమారు 19 వేల పేషెంట్లపై జరిగిన అధ్యయనంలో ఈ విషయాన్ని గుర్తించారు. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రివేళ బీపీ మందులు తీసుకునే వారిలో గుండె పోటు సంబంధిత మరణం ముప్పు ఏకంగా సగానికి తగ్గిందట.









# ఫ్యాషన్ కి కేరాఫ్ అడ్రస్ గా జాన్వీ..



: బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మెరిసింది. అక్కడ ఈమె వేసుకున్న బంగారు రంగు 'ప్రాడా శారీ' అందరి దృష్టిని ఆకర్షించింది.. ఈ ౧ఎఈఈ లో అందరికంటే జాన్వీ కపూర్ సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలవడంతో జాన్వీ కపూర్ వేసుకున్న ఆ బంగారు వర్ణపు ప్రాడా సారీ గురించి సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఇంతకీ ఈ గోల్డెన్ కలర్ ప్రాడాశారీ స్పెషాలిటీ ఏంటి.? దీని వెనుక ఉన్న కథ ఏంటి.?అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ! జాన్వీ కపూర్ తాను వేసుకున్న డ్రెస్ తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. ఓవైపు ఫ్యాషన్ గా ఉంటూనే మరోవైపు తన డ్రెస్ తో భారతదేశ గొప్పతనాన్ని ౧ఎఈఈ లో ప్రదర్శించింది.. రియా కపూర్ స్టైల్ చేసిన జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ నుండి బంగారు దుస్తులలో బయటికి వచ్చింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా శారీ లుక్ డీకోడింగ్ శారీతో ప్రేరణ పొంది పట్టుతో తయారు చేయబడిన స్ట్రాప్ లెస్ బంగారు వర్ణం శారీ ఇది.. అలాగే జాన్వీ కపూర్ తన భుజాలపై ధరించిన మ్యాచింగ్ కోటు ఆమె అందాన్ని మరింతగా పెంచింది.. తక్కువ మేకప్.. అందమైన జుట్టుతో జాన్వీ కపూర్ అందర్నీ ఆకర్షించింది. అలాగే ఐకానిక్ కొల్హాపురి చప్పల్ నీ రీ క్రియేట్ వెర్షన్ అయిన అప్రజిత టూర్ రూపొందించిన బంగారు పట్టి చెప్పులు.. ఆమె వేసుకున్న డ్రెస్ కి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. జాన్వీ కపూర్ స్టైల్ చేసిన ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ గురించి చూసుకుంటే.. భారతీయ వారసత్వానికి ప్రతీక అయిన మియాసియు ప్రాడా స్ప్రింగ్.. 2004లో దీన్ని ఆవిష్కరించారు.. ఇది సాంస్కృతిక సూచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ గోల్డెన్ దుస్తులు 1950 నాటి డిజైన్ తో స్ఫూర్తి పొందింది. ఈ ప్రాడా శారీ.. 2004 సేకరణకు చెందిన శారీ సిల్హౌట్ ను గుర్తుకు తెస్తోంది అని ఫ్యాషన్ ప్రియులు కూడా కామెంట్లు చేస్తున్నారు. . ఇలాంటి దుస్తులు భారతదేశ సాంప్రదాయ వస్త్రాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. అలాగే ఈ దుస్తులను గోల్డెన్ ప్రాడా శారీ అని అంటారు. అలా జాన్వీ కపూర్ ఈ స్పెషల్ డ్రెస్ తో టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచింది.

# అందరూ వ్యతిరేకించడం సంజనకి కలిసి వచ్చింది



తెలుగు బిగ్‌బాస్ సీజన్ 9 మొదటి రోజు నుంచే గొడవలతో మొదలైంది. కామనర్స్, సెలబ్రెటీల మధ్య ప్రతి విషయంలోనూ గొడవలు జరుగుతున్నాయి. ముందు రోజు ఎపిసోడ్‌లో సంజన గుడ్డు దొంగతనం ఇష్యూ కొనసాగుతూనే వచ్చింది. ఆమెను రెండు రోజుల పాటు ఓనర్స్ ఇంట్లోకి అనుమతించేది లేదు అని నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఎపిసోడ్‌లో ఇంట్రస్టింగ్ పాయింట్స్ ఉన్నాయి. ముఖ్యంగా సంజనను బిగ్‌బాస్ కన్ఫెషన్ రూం కి పిలవడం ద్వారా అందరూ ఆశ్చర్యపోయారు. తాను నిర్మొహమాటంగా, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతాను అని, ఆ విషయం అందరికీ నచ్చడం లేదు అని బిగ్‌బాస్‌తో సంజన చెప్పింది. అంతే కాకుండా చాలా మంది కంటెస్టెంట్స్ ఇంకా మాస్క్ ధరించి, పైకి మంచితనం నటిస్తున్నారు అంటూ బిగ్‌బాస్‌తో చెప్పేసింది. ఆమె నిజాయితీకి బిగ్‌బాస్ మెచ్చి పెద్ద అవకాశం ఇచ్చాడు. బిగ్‌బాస్ 9 కెప్టెన్సీ టాస్క్ మొదటి బిగ్‌బాస్ హౌస్ కెప్టెన్ ఎంపికకు సంబంధించిన టాస్క్ కంటెస్టెంట్స్ ను ఎంపిక చేసే బాధ్యత సంజనకి ఇవ్వడం జరిగింది. ఆమె తన తెలివి అంతా ఉపయోగించి తనకు సన్నిహితులను, పోటీ ఇవ్వలేని వారిని ఎంపిక చేసింది. తన పేరును తాను చెప్పుకోవడంతో పాటు హరీష్, ఇమాన్యూల్, శ్రష్టి, పవన్ పేర్లను కెప్టెన్సీ టాస్క్ కి సంజన ఎంపిక చేసింది, ఆ పేర్లను బిగ్‌బాస్ సూచన మేరకు బయటకు వెళ్లి అందరికీ చెప్పింది. కామనర్స్‌లో కొందరు తమ పేరును ఎందుకు ఎంపిక చేయలేదు అంటూ ప్రశ్నిస్తే, కొందరు మాత్రం తమలో తాము అనుకున్నారు. సెలబ్రిటీలు సైతం తమను ఎంపిక చేయనందుకు కాస్త అసహనం వ్యక్తం చేసినట్లుగా కనిపించారు. మొత్తానికి సంజన ఎంపిక విషయంలో కొద్ది సమయం చర్చ జరిగింది. ఆ తర్వాత కెప్టెన్సీ కి కంటెస్టెంట్స్‌గా నిలిచిన వారికి మద్దతుగా నిలిచే వారిని ఎంపిక చేయడం జరిగింది. మొదటి కెప్టెన్‌గా సంజన ఇమాన్యూల్‌కి భరణి, శ్రష్టికి రాము, సంజనకి శ్రీజ, పవన్ కి ప్రియా, హరీష్ కి కళ్యాణ్ సపోర్ట్ చేశారు. వారి సహకారంతో కెప్టెన్సీ టాస్క్‌లో కంటెస్టెంట్స్ గెలుపొందాల్సి ఉంటుంది. టాస్క్ ప్రారంభం అయింది. గురువారం ఎపిసోడ్‌లో టాస్క్ మొదలైంది. కెప్టెన్ ఎవరు అనేది మాత్రం తర్వాత ఎపిసోడ్‌కి పోస్ట్ పోన్ చేయడం జరిగింది. ఇప్పటికే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ప్రకారం సంజన మొదటి కెప్టెన్‌గా నిలిచింది. ఆమె టాస్క్ లో చివరి వరకు ఉండటం ద్వారా బిగ్‌బాస్ సీజన్ 9 ఇంటి మొదటి కెప్టెన్‌గా నిలిచింది. ఆమె ఆట తీరుకు బిగ్‌బాస్ సైతం ప్రశంసలు కురిపించారట. శుక్రవారం ఎపిసోడ్‌లో సంజన కెప్టెన్‌గా నిలిచిన తీరును చూడబోతున్నారు. బిగ్‌బాస్ కొత్త ఇంటి కెప్టెన్‌గా సంజన ఎలా ఉంటుంది అనేది ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

# జాంబీ రెడ్డి' సీక్వెల్.. ఇంటర్నేషనల్ లెవెల్ లో: తేజ సజ్జా

టాలీవుడ్ లో జాంబి జోనర్ లో రూపొందిన చిత్రాలు చాలా తక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. అందులో మంచి హిట్ అందుకున్న మూవీ జాంబీ రెడ్డి. కోవిడ్ 19పై సెటైరికల్ గా రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో రూపొందిన ఆ సినిమాలో తేజ సజ్జ హీరోగా నటించగా.. టాలెంటెడ్ అండ్ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించారు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసిన తేజ.. పెద్దవాడు అయ్యాక కీలక పాత్రలో బేబీ మూవీలో నటించి సూపర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత హీరోగా జాంబీ రెడ్డి సినిమా చేసి మరో విజయం సొంతం చేసుకున్నారు. రీసెంట్ గా హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను దక్కించుకున్నారు. ఇప్పుడు మిరాయ్ తో థియేటర్స్ లోకి వచ్చారు. ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ సినిమాతో కూడా మరో హిట్ అందుకునేలా కనిపిస్తున్నారు. అయితే ఆ మూవీ సెట్స్ పై ఉండగానే మిరాయ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తేజతో మరో సినిమాని అనౌన్స్ చేసింది. రాయలసీమ నుంచి ప్రపంచం అంచుల వరకు అంటూ పోస్టర్ పై క్యాప్షన్ ఇచ్చింది. కానీ మూవీ నేమ్ ప్రకటించలేదు. దర్శకుడి పేరు కూడా చెప్పలేదు. కానీ పోస్టర్ బట్టి అది జాంబీ రెడ్డి మూవీనేని అంతా ఫిక్స్ అయ్యారు. ప్రశాంత్ వర్మ స్క్రిప్ట్ ఇస్తారని.. మరో దర్శకుడు సినిమాను తీయనున్నారని తెలుస్తోంది. దీంతో జాంబీ రెడ్డి సీక్వెల్ పై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆ సినిమా గురించి తేజ సజ్జా చేసి కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కనీసం ఇక్కడైనా మెప్పిస్తుందా? జాంబీ రెడ్డి సీక్వెల్ అంతర్జాతీయ స్థాయిలో ఉంటుందని తేజ సజ్జా తెలిపారు. సినిమా మరో రేంజ్ లో ఉంటుందని అంచనాలు పెంచారు. ఎంటర్టైన్మెంట్ మిస్ అవ్వకుండా, ఈసారి అంతర్జాతీయ ప్రేక్షకులకు జాంబీ చిత్రాన్ని అందించాలనుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు మనం ఇంటర్నేషనల్ మూవీ చూస్తున్నామని, ఇప్పుడు ఒకటి మనం కూడా అందించనున్నామని తెలిపారు. అయితే ఇప్పటికే తెలుగు సినిమా సాంకేతిక ప్రమాణాలు పెరిగాయి. అనేక టాలీవుడ్ బడా సినిమాలు ఇంటర్నేషనల్ లెవెల్ లో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పుడు జాంబీ రెడ్డి సీక్వెల్ కూడా అదే కోవలోకి వస్తున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో జాంబీ జోనర్ లో రూపొందించిన సినిమాలు విదేశీ సినీ ప్రేక్షకుల దృష్టి ఎప్పుడూ ఆకర్షిస్తాయి. అందుకే జాంబీ రెడ్డి-2 కూడా క్లిక్ అయ్యే ఛాన్స్ ఉంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



# 'లిటిల్ హార్ట్స్' మౌళి కామెంట్స్.. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ బన్నీ వాస్!

90స్ బయోపిక్ తో మంచి క్రేజ్ సంపాదించుకున్న యువ నటుడు తనూజ్ మౌళి ఇప్పుడు లిటిల్ హార్ట్స్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. దీంతో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా మౌళి పేరే వినిపిస్తోంది. అయితే రీసెంట్ గా మేకర్స్ ఏర్పాటు చేసిన లిటిల్ హార్ట్స్ సక్సెస్ మీట్ లో మౌళి చేసిన పనికి నిర్మాత బన్నీ వాస్ ఉలిక్కిపడి మళ్లీ మామూలు మోడ్ లోకి వచ్చారు. అసలేం జరిగిందంటే? సక్సెస్ మీట్ లో మూవీ టీమ్ కు ముందు థ్యాంక్స్ చెప్పిన మౌళి.. ఆ తర్వాత ఆడియన్స్ గురించి మాట్లాడాంటూ పిచ్చోళ్లా మీరు అంటూ స్టార్ట్ చేశాడు. దీంతో వెనుక ఉన్న బన్నీ వాస్.. ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఏమైనా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తారోమోనని భయపడినట్లు కనిపించారు. కానీ ఆ తర్వాత ఒక మంచి సినిమా వస్తే ఇంత సపోర్ట్ చేస్తారా.. అసలు ఎక్స్పెక్ట్ చేయలేదని అని మౌళి అన్నాడు. విష్ణు పోస్ట్ చూశారా? దీంతో వెంటనే ఊపిరి పీల్చుకుని బన్నీ వాస్.. ఫుల్ గా నవ్వేశారు. పక్కనే ఉన్న శివాని కూడా అలానే ఫీల్ అయ్యారు. అయితే ఆ తర్వాత మంచి సినిమా తీశామని తెలుసని, ఫస్ట్ వీక్ లో కొందరు వస్తారని, ఆ నెక్స్ట్ వారం సినిమా బాగా ఆడుతుందని అనుకున్నామని తెలిపాడు మౌళి. అలాగే అంతా ప్రిపేర్ అయ్యామని చెప్పాడు. మంచి సినిమాకు సపోర్ట్ చేస్తారని మరోసారి రుజువైందని, రెండు వారాలు మాత్రమే చిత్రం ఉంటుందేమో అనుకున్నామని తెలిపారు. ప్రేక్షకులు థియేటర్ కు వస్తారో, లేదో అని చాలా భయపడ్డామని చెప్పారు. మొదటిరోజే రూ.2 కోట్లకు పైగా వసూలు చేసిందని, అది సినిమా బడ్జెట్ కంటే ఎక్కువని చెప్పారు. పిచ్చోళ్లయ్యాం మేమంతా అని అన్నారు._! సాయి మార్తాండ్ మంచి సినిమా తీశారని, కొన్ని వారాల పాటు సినిమా ఆడుతుందని తెలిపారు. ఈ వారంలో ఎన్నిసార్లు ఎమోషనల్ అయ్యానో తనకే తెలియదని అన్నారు. ఎంత ప్రేమ చూపించారోనని ఆలోచిస్తున్నట్లు చెప్పారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**